స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ- 93

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 * సంచిక 70 | హైదరాబాద్ 15-3-63 శుక్రవారం | 4 పేజీలు 7 నయాపైసలు

శ్రీ నెహ్రూకు శ్రీ సంజీవరెడ్డి లేఖ

హైదరాబాద్, మార్చి 14

నదీ జలాల సమస్యపై ప్రధాని శ్రీ నెహ్రూకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఒక లేఖ ఆలేఖలో ప్రధానిగారు తెలుపుతున్నారు. ఈ లేఖాంశాల వివరాలు పైట పటేలుగారి 1951 ఒప్పందాన్ని పాటించవలసిందేనన్న ఆంధ్రప్రదేశ్ అభిప్రాయాన్ని శ్రీ సంజీవరెడ్డి శ్రీ నెహ్రూకు తెలిపారట. రాష్ట్రాల మధ్య ఇప్పటికే భేదాభిప్రాయాలు పెరుగి ఉన్నందున పరిస్థితి విషమించనీయకుండా శ్రీ నెహ్రూ జోక్యము తీసుకొని నదీజలాల వ్యవహారము తేల్చాలని శ్రీ సంజీవరెడ్డి తన లేఖలో మళ్ళీ తెలియజేశారని తెలుస్తున్నది.

రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి శ్రీవ్యాస్ మృతి

న్యూఢిల్లీ, మార్చి 14

రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి రాజ్యసభా సభ్యులు శ్రీ జయనారాయణ వ్యాస్ (64) నేడిక్కడ మరణించారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె, ముగ్గురు కుమార్తెలూ ఉన్నారు. శవాన్ని రేపు తరలించనున్నారు. సఫ్దర్ జంగ్ విమానాశ్రయములోని విమానములో శ్రీ వ్యాస్ స్వస్థలమైన జోధపూర్‌కు తీసుకు పోయి రేపు సాయంత్రము అక్కడ అంత్యక్రియలు జరుపుతారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా సంతాపాన్ని తెలియ జేశారు. రేపు రాజస్థాన్‌లో సెలవు ప్రకటించబడింది.

మరోసారి కలుద్దామనుకోడం తప్ప ఫలితం సున్న

గుల్జారీ నివేదిక అంకెల గారడీ

శాసనసభలో శ్రీ ఎ.సి. వివరణ

మన ప్రాజెక్టులకు ఆక్షేపణలు నిర్హేతుకమని ఇరిగేషన్ పద్దుల చర్చకు మంత్రి జవాబు

హైదరాబాద్, మార్చి 14

జాతీయ విస్తృత ప్రయోజనాలు, ముఖ్యముగా అధికాహారోత్పత్తి అవశ్యకతలను దృష్టిలోఉంచుకొని భారత ప్రభుత్వమూ, ప్లానింగ్ కమీషనూ కృష్ణా గోదావరీ నదీజలాల వివాదాన్ని పరిష్కరించాలనీ లేకుంటే దేశ ప్రయోజనాలకు విరుద్ధముగా వ్యవహరించినట్లే కాగలదనీ మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు బలవంతమైన రాష్ట్రాలనుకొన్నట్లయితే ఆంధ్రప్రదేశ్ కూడా ఏమీ తీసిపోలేదనీ రాష్ట్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి యీవేళ శాసనసభలో తనశాఖ పద్దులపై చర్చకు జవాబిస్తూ హెచ్చరించారు.

మూడు దినాలపాటు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖ పద్దులను అసెంబ్లీ తర్కించింది. 43 కోట్ల మేరకుగలపద్దులను నేడు అసెంబ్లీ ఆమోదించింది.

అంధులు జనులమేనకులు. వయసుపస్తే అంధులరక గట్టివారూకేరని అందరికీ తెలుసు. వ్యాయమైనదీ పరిహరమైనదీ కోరుతున్నాం. ఇందుకు తిరుగులేదు అని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అన్నారు.

గుల్జారీ సంఘము నివేదికలో ఏమీ లేదు, అది అంతా అంకెల గారడి అని శ్రీ ఎ. సి. పార్థక్యమలమధ్య ప్రకటించారు.

కోయనాద్వారా

జల దుర్వ్యయం

మహారాష్ట్రలో కోయనా విద్యుత్పథకం ద్వారా 277 టి. ఎం. సి. ల కృష్ణ నీరు అరేబియాసముద్రం పాలవుతున్నది. ముందు దీన్ని అరికట్టాలి. అప్పుడు కృష్ణలో కావలసినంత నీరు ఇరిగేషన్‌కు అవుతుంది. ఇందుకు మైసూరు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌తో కలిసి ఎదుర్కొనాలి అని శ్రీ ఎ. సి. పేర్కొన్నారు.

రాతోలిబండా వివాదం

రాతోలిబండా ప్రాజెక్టు హెడ్ వర్క్సు ఉన్నప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాజెక్టులూ కట్టుకున్నాక కూడా పోతంపాడు ప్రాజెక్టు నిర్మించుకోవానికి వీలుంటుంది. ఇక ముందు ప్రధాన ప్రాజెక్టులకు ఆక్షేపణ రాదు అని మంత్రి శ్రీ ఎ. సి. విస్తరించారు.

అంకెలగారడీ, బోగస్ పథకాలు

మహారాష్ట్ర ప్రభుత్వము కృష్ణా నదిమీద తలపెట్టిన ప్రాజెక్టులన్నీ కట్టుకుంటే ఎగువ కృష్ణా ప్రాజెక్టు కే మైసూరు రాష్ట్రానికి నీరుండదు. ఇవన్నీ బోగస్ పథకాలు అని శ్రీ ఎ. సి. అన్నారు. గుల్జారీ కమీషన్ వారు కృష్ణానది ప్రవాహ దూరాన్నిబట్టి నదిలో నీరు 10 టి. ఎం. సి. అవిరై పోతుందన్నారు కాని గోదావరిలో నీరు ఆవిరి అయ్యేమాట ప్రస్తావించకుండా పైగా మరో 35 టి. ఎం. సి నీరు కలపాలన్నారు ఇదంతా పిరో అంకెలగారడిగా ఉందని శ్రీ ఎ. సి. పేర్కొన్నారు.

నదీ జలాల సమస్య న్యాయయుత పరిష్కారానికి ప్రభుత్వంవద్ద విధాలా కృషి చేస్తున్నదనీ యిందుపై ఇంకో ఆలోచన పడ కక్కర లేదనీ ఆయన ప్రస్తావించారు.

కృష్ణా-గోదావరులలో ఆదనపు నీరు ఉన్నదని గుల్జారీసంఘముకూడా చెప్పలేక పోయింది. మనలంతెలుకప్పని మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు అన్నాయి. కాని కేంద్ర జలవిద్యుత్కమీషన్ మన అంకెల్ని పూనాలో, బెంగుళూరులో పరిశీలించి సరైనవని తేల్చాయి అని మంత్రి తెలిపారు.

గోదావరి నుండికృష్ణకు నీరు!

కోయ్నా కమిటీ వారు గోదావరి నుండి 100 టి. ఎం. సి. ల నీరు కృష్ణకు తెప్పించవచ్చు నన్నారు. గుల్జారీ సంఘము 800 టి. ఎం. సి. ల నీరు రావచ్చునన్నది. మైసూరు ముఖ్యమంత్రి 1500 టి.ఎం.సి.ల నీరు గోదావరి నుండి కృష్ణకు మళ్ళించవచ్చునంటున్నారు. ఇదంతా కృష్ణ నీరు అదనముగా తమకు కావాలని కోరేందుకు తెబుతున్న అంకెలు. కృష్ణ నీరు వ్యవహారం తేల్చడానికి పది పదిహేనుసంవత్సరాల ప్రత్యేక పరిశీలన కావాలట. గుల్జారీ సంఘము నివేదిక ఇంజనీర్ల నివేదిక కాదు. రాజకీయ నివేదిక అవాల్సి ఉంటుంది అని కూడా శ్రీ ఎ. సి. పేర్కొన్నారు.

మన ప్రాజెక్టులు

తుంగభద్ర ఎగువ కాలువ ప్రాజెక్టుకై మైసూరు ప్రభుత్వముతో మనకు ఒప్పందమే ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు రెండు దశలంటూ అర్థిక వ్యవహారాలపల్ల నిర్వహించనేగాని మొత్తము ప్రాజెక్టు ఒకేతళలో నిర్మించాల్సినదే. నాగార్జునసాగర్ నీరు శ్రీశైలం విద్యుత్ పథకానికి వినియోగయి కాగలదు కాబట్టి దానికి వేరే అవసరం నీరు అక్కరలేదు. మహారాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రాజెక్టులూ కట్టుకున్నాక కూడా పోతంపాడు ప్రాజెక్టు మనం నిర్మించుకోవానికి వీలుంటుంది. ఇక ముందు ప్రధాన ప్రాజెక్టులకు ఆక్షేపణ రాదు అని మంత్రి శ్రీ ఎ. సి. విస్తరించారు.

అంకెలగారడీ, బోగస్ పథకాలు

మహారాష్ట్ర ప్రభుత్వము కృష్ణా నదిమీద తలపెట్టిన ప్రాజెక్టులన్నీ కట్టుకుంటే ఎగువ కృష్ణా ప్రాజెక్టు కే మైసూరు రాష్ట్రానికి నీరుండదు. ఇవన్నీ బోగస్ పథకాలు అని శ్రీ ఎ. సి. అన్నారు. గుల్జారీ కమీషన్ వారు కృష్ణానది ప్రవాహ దూరాన్నిబట్టి నదిలో నీరు 10 టి. ఎం. సి. ఆవిరై పోతుందన్నారు కాని గోదావరిలో నీరు ఆవిరి అయ్యేమాట ప్రస్తావించకుండా పైగా మరో 35 టి. ఎం. సి నీరు కలపాలన్నారు ఇదంతా పిరో అంకెలగారడిగా ఉందని శ్రీ ఎ. సి. పేర్కొన్నారు.

గర్భకోశంలో 6 పిండాలుగా ఉన్న చనిపోయిన పిండం

గుంటూరు, మార్చి 14

ఇక్కడి ఆసుపత్రిలో ఒక స్త్రీకి ఆపరేషన్ చేయగా గర్భకోశం నుండి ప్రాణహీనమైన రెండుపిండాలు బయల్పడ్డాయి. ఒకపిండం 10 నెలలది-ఇది ఆరు సంవత్సరాలుగా ఆ స్త్రీ గర్భకోశంలోనే ఉన్నదట- రెండో పిండం 4 నెలలది- ఇటీవలగా ఆమెకు గర్భకోశంలో కొప్పి వస్తున్నదనున యీ ఆపరేషను జరిగింది- పది నెలల పిండము కాపడు ఎముకలు మాత్రమే గర్భకోశములో మిగిలాయి. రెండుపిండాలు కలిసి 15 పౌన్లు బరువున్నాయనీ ఇటువంటి కేసు రెండు వేల మందికి ఒకటైనా ఉండబోదనీ ఆపరేషను జరిపిన ఆపరేషన్ అసిస్టెంట్ సర్జన్ డా. వి-రాంబాబు తెలిపారు-ఆపరేషను విమ్మట ఆమె ఆరోగ్యముగానే ఉన్నదట.

శ్రీదాకారులకు అర్జున్ అవార్డులు

న్యూఢిల్లీ, మార్చి 14

1962 వ సంవత్సరానికై తొమ్మిది మంది క్రీడాకారులకు అర్జున్ అవార్డులు ఇవ్వబడినవి. వారిపేర్లు ఇవి:

తిరిలోక్ సింగ్ (అథ్లెటిక్), విల్సన్ జోన్స్ (టెనిస్), మిస్ మీనాక్షి (బ్యాడ్మింటన్), వదమ్బ చిద్దుర్ మల్ (బ్యాంగు), టి. బాలారామ్ (ఫుట్‌బాల్) పరేష్ కుమార్ (లాన్ టెన్నిస్), ఎస్.కె.సింగు (వాలీబాల్) ఎల్ డి. దాస్ (వెయిట్ లిఫ్టింగ్), మాల్యా (రెస్లింగు).

ఈ బహుమతులు మార్చి 28 వ రాష్ట్రపతిభవనంలో ప్రెసిడెంట్ డా. రాధాకృష్ణన్ చే జరుపబడునని తెలుపుకు ఇవ్వడానికి మైసూరు ఇష్టపడక పోతే ప్రాజెక్టును తుంగభద్రదగ్గర నిర్మించాలనుకుంటూ శ్రీ ఎ.సి. యీ వివాదము కృష్ణా గోదావరీ జలాల వివాదముఅనంతరం చేపట్టబడుతుందన్నారు.

మంత్రుల ఇళ్లల్లో నీరు, విద్యుచ్ఛక్తి అధిక వాడకం

స్వచ్ఛందంగా పొదుపుచర్యలు తీసుకోవలసివున్నట్లు లోకసభలోమంత్రి శ్రీఖన్నా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 14

ఉచితంగా తమకుపట్టబడుతున్న విద్యుచ్ఛక్తి, నీటివాడకాలను స్వేచ్ఛగా తగ్గించి పొదుపుగా వాడుకోవడం విషయంలో తోటి మంత్రులంతా తమకు తోడ్పడతారనారని నేడు లోకసభలో గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ మెహర్చంద్ ఖన్నా తెలిపారు.

విద్యుచ్ఛక్తి, నీటిబిల్లుల మొత్తాల్ని తగ్గించేందుకు మంత్రులు కృషిచేస్తున్నారని ఆయన నేడు ఎదురయిన ప్రశ్న పరంపరకు జవాబిస్తూ అన్నారు-

స్వామి రామేశ్వరానంద (జనసంఘ) త్యాగమూర్తులయిన తమస్వంతయిన మంత్రులు త్యాగులపై చర్చ జరగాలని పట్టుబట్టగా శ్రీ మెహర్చంద్ ఖన్నా "స్వచ్ఛంగ పరిత్యాగులయిన తమ్మిఅయిన గౌరవనీయుడు రాజకీయాల్లోకి ఎందుకుదిగారో" అని అధిక్షేపించారు. దీనిపై జనసంఘ సభ్యులు ఆక్షేపణలు తెలుపగా స్పీకర్ హనుమంతయ్య మంత్రి అక్షేపణ సక్రమంగా లేదని రిమార్కుచేసి సభలో ప్రశాంతముగా ఉరికాల్సిందిగా కోరారు-

శ్రీ మురార్జీదేశాయి మాట్లాడుతూ యీ విషయంలో జోక్యకరుగా ఎవ్వరినీ అనేట్లులేదని మంత్రులను తమస్వులుగా పాడు అక్షేపించగా సహమంత్రి శ్రీ ఖన్నా కొంత ఉరిగ్రుకులై అవసరమైనప్పటికి జవాబిచ్చారన్నారు- మరి వ్యాసులుకూడా ఉన్నారు కాని ఆయన నేడు ఎదురయిన ప్రశ్న పరంపరకు జవాబిస్తూ అన్నారు-

మంత్రులకు ఇచ్చిన నీరు, విద్యుచ్ఛక్తి పట్టలయిని నిలుపుదల చేయాలన్న అభిప్రాయాన్ని ప్రభుత్వము పరుబుకున్నదనీ చట్టప్రకారము అలాంటి చర్యల్ని తీసుకోడానికి వీలులేదని శ్రీ ఖన్నా మరో ప్రశ్నకు జవాబుగా చెప్పారు. కొందరు మంత్రుల బిల్లులు అంతగా ఎక్కువ ఎందుకవుతున్నాయో అడగా మంత్రులే చెప్పాలనుకుంటుందని ఆయన అన్నారు-

(ఇటీవల కేంద్రహోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తన పనిలో నీరు విద్యుచ్ఛక్తి బిల్లులు బాగా పెరిగిపోతున్నమాట వాస్తవమేనని ఒప్పుకున్నారు-)

ముఖ్యప్రశ్నకు జవాబిస్తూ హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తన నీరు, విద్యుచ్ఛక్తి బిల్లుల్ని తానే చెల్లించదలిచి మార్గదర్శకులయ్యారని యీ పద్ధతి మిగతా మంత్రులుకూడా అనుసరిస్తారని ఆశిస్తున్నానని అన్నారు-

రాష్ట్రపతిభవనములో కూడా నీరు, విద్యుచ్ఛక్తి వాడకాలను పొదుపుచేయడానికి అవకాశాన్ని పరిశీలించి తనకు సూచనలు ఇవ్వాలని రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ తనను కోరారని కూడా శ్రీ మెహర్చంద్ ఖన్నా ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పడంలేదు.

కాశ్మీర్‌పై కలకత్తా చర్చల పర్యవసానం

కలకత్తా, మార్చి 14

క్రిందటిసారి కరాచీలో చర్చలప్పటి విభేదాలు ఏమీ సమసిపోకుండానే కలకత్తా చర్చలుకూడా ముగిసినాయి కాని ఉభయ ప్రతినిధివర్గాలనాయకులూ తిరిగి ఏప్రిల్ 1వ కరాచీలో అయిదో సారి సంప్రదింపులకు అంగీకారం తెలుపుకున్నారు.

సింగ్-భూటోలు ఐదోసారి కలుసుకోవాలని నిర్ణయించుకోడం మినహా మరే విధంగానూ కలకత్తాచర్చలు కాశ్మీర్ వివాదపరిష్కారానికి దగ్గర పడలేదని అభిజ్ఞవర్గాలు తెలిపాయి- పాకిస్తాను కొన్ని సూచనలు చేసిందటగాని అవి చేటిచర్చల్లో పరిశీలనకు రాలేదట-

తూర్పుపాకిస్తాన్, పశ్చిమ పాకిస్తానుల సరిహద్దులకు సంబంధించినవి, పాకిస్తానీల అక్రమప్రవేశాలకు చెందినవి-ఇతర సమస్యలు వేరే మంత్రుల స్థాయిసమావేశంలో పరిశీలించవలసాలని కూడా సింగ్-భూటోలు నిర్ణయించుకున్నారని తెలుస్తున్నది-

ఈ పాయింట్లకు సరకూ ఐదోసారి చర్చలు జరుగుతాయని ఎవరూ అనుకోలేదు. కాశ్మీర్‌సమస్యపై పాకిస్తాన్ కొన్ని సూచనలు తేగా మరోసారి సమావేశం అవుదామని భారత ప్రతినిధి సర్దార్ స్వర్ణసింగ్ అంగీకారం తెలిపారు- పాకిస్తాన్ కొత్త సూచనలేవో తెలుపబడలేదు-

కేవు విడుదల చేయబడగల సంయుక్తప్రకటనను సిద్ధపరిచేందుకు సింగ్-భూటోలు యీరాత్రి మరో సమావేశము జరిపారు.

ఉపఎన్నికలలో నిలబడే కమ్యూనిస్టులు

డిటెన్షనులో ఉంటే విడుదల చేయబడగలరని శ్రీ సేను హామీ

న్యూఢిల్లీ, మార్చి 14

ఉపఎన్నికలలో అభ్యర్థులుగానిలబడే వారున్నట్లయితే వారిని డిటెన్షన్ నుండి విడుదల చేయించేందుకు ఎన్నికల కమిషన్ శ్రద్ధవహించగలదని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ భూపేష్ గుప్తకు వ్యాయమంత్రి శ్రీ ఎ. కె. సేన్ హామీ యిచ్చారు. ఎన్నికల ప్రచారంలో మాత్రం దేశభద్రతకుమన్ను తెచ్చే ప్రవర్తనకుంటే సహించవలదనికూడా ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వం కమ్యూనిస్టుల్ని అణచివేస్తున్నదన్న శ్రీ భూపేష్ గుప్త ఆరోపణను ఖండిస్తూ శ్రీ ఎ. కె. సేన్ అసలు ప్రభుత్వాధికారాన్ని నిలిపివేయించడములో యీ ప్రభుత్వం చూపిన కంటే నిగ్రహం మరెవ్వరూ చూపలేదన్న కీర్తి యీ ప్రభుత్వానికే దక్కుతుందని ప్రశంసించగా హర్షధ్వానాలు చెలరేగాయి.

గనిగ్రవ్వకం పరికరాలు బ్రిటన్ నుంచి భారతదేశానికి సప్లయి

న్యూఢిల్లీ, మార్చి 14

గనిగ్రవ్వకం పరికరాల పరిశోధనకు ఉపయోగపడే సా 15,000లు చేసే పరికరములను భారత దేశానికి బ్రిటిష్ సాంకేతిక సహకార శాఖ సప్లయ్ చేస్తున్నది. కొలంబో ప్రణాళిక శాలాకు సాంకేతిక సహకార పథకం ప్రకారం జరుగుతున్నది. ఈ సహాయము. భారత శాస్త్ర పైశ్చాత్య పారిశ్రామిక పరిశోధనల మండలి ధన్‌బాద్‌లో నెలకొల్పిన కేంద్ర గని పరిశోధన కేంద్రమునకు సప్లయ్ అవుతుంది ఈ పరికరములు.

గోవాకు విదేశీద్రవ్య నిబంధనల చట్టం అమలు

న్యూఢిల్లీ, మార్చి 14,

విదేశీద్రవ్యనిబంధనలచట్టం గోవా, దయ్యూ, డామన్ ప్రాంతాలకు కూడా మార్చి 11నుండి అమలులోకి తెచ్చినట్లు అధికార పూర్వకముగా తెలుపబడింది.

తెనాలి హైస్కూలు హెడ్మాస్టర్‌కు పాతవిద్యార్థులసన్మానం

తెనాలి, మార్చి 14

మామూలుగా బహుకేళ్ళ ఇది పండుగలని సామెత. ఈ సామెతను నమ్ము చేయాలని మొన్న 19వ తేదీన తెనాలి హైస్కూలు పాతవిద్యార్థులు ఒక పాటక ప్రదర్శనం నిర్వహించి రిటైరైన తమ గురువు కాలూరా హైస్కూలు హెడ్మాస్టర్ శ్రీ టి. ఎస్. వారాయణమూర్తికి 7వేల రూపాయలు బహూకరించారు. ఆయన జీవితకాలం మధుమగా గడిపేందుకు పాతవిద్యార్థి శ్రీ పి. ఎస్. శాస్త్రి అడ్డాలేకుండా తన ఇంటిని గురువుకు ఉండడానికి ఇవ్వదలిచారు 80 సంవత్సరాలుగా శ్రీ వారాయణమూర్తి తెనాలిలోనూ హైస్కూలుకు సేవచేశారు.

సిరియా నూతన ప్రభుత్వానికి భారతదేశ పరిగణన

న్యూఢిల్లీ, మార్చి 14

సిరియాలోని నూతనప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తించింది- ఈ విషయము డమాస్కస్‌లోని భారతదేశ రాయబారి ద్వారా ఈ ఉదయము ప్రధానమంత్రి పాలాఎత్ దిక్ అల్ బిక్‌కు తెలుపబడింది.

విజయలక్ష్మి టాకీసుపై విద్యార్థుల దాడి

(మా విలేఖరి)

బందరు, మార్చి 14

స్థానిక విజయలక్ష్మి టాకీసుపై మొన్న సాయంత్రము సివిల్ యింజనీరింగ్ కళాశాల విద్యార్థులు మరికొంతమంది ఇతరవిద్యార్థులు సుమారు 2 వందల మంది అల్లరిచేసి రాళ్ళురువ్వి థియేటరుకు సంబంధించిన అద్దములు బద్దలు, టెలిఫోను, మొదలగు వస్తువులు పగులగొట్టి నష్టపరిచినట్లు తెలుస్తున్నది.

ఒకరోజున ఒక విద్యార్థికి, థియేటరు యజమానులమధ్య జరిగిన సంఘర్షణవల్ల ఆ విద్యార్థి చిత్రంపూర్తి చేసినట్లు విద్యార్థులు భావించడమే ప్రధానముగానే విద్యార్థులు వీరిమీద థియేటరుపైకి అల్లరిచేసినట్లు తెలుస్తున్నది. అప్పుడే ఎక్కువకోతెడుతున్న కాస్టు వచ్చే పేట సబ్ యిన్‌స్పెక్టరు శ్రీ కె. రామమోహనరావు ట్రాఫిక్ యిన్‌స్పెక్టరు ఎం. రామారావు గార్లు వెంటనే ఈఅల్లరి చూచివచ్చి 2 వందల మంది విద్యార్థుల అల్లరిని ఆదుపులోనికి తెచ్చారు. ఇంకకుముందే థియేటర్ లోని టెలిఫోన్ వగులగొట్టారట. సబ్ యిన్‌స్పెక్టర్ల కాక థియేటరిని కాపాడినది. ఈ విషయము తెలిసిన వెంటనే రిజర్వు వ్యాను హుటాహుటిన వచ్చివడివాయి. పోలీసుమోహరింపు చెంటనే శ్రీ కె. కాశీకృష్ణచెట్టి కూడా వచ్చారు. విద్యార్థులు రాళ్ళు రువ్విన సందర్భములో 4గురుపోలీసులకు ఇద్దరు గేటుకాపరులకు దెబ్బలు తగిలినవట. సబ్ యిన్‌స్పెక్టర్ శ్రీ కె. రామమోహనరావుకు కూడా గాయాలు తగిలినాయి. సర్కిల్ యిన్‌స్పెక్టరు డి. హనుమదేవరావు, సబ్ యిన్‌స్పెక్టర్లు శ్రీయుతులు కె. రామమోహనరావు, ఎం. రామారావు, ఆర్. కే. మోహన్ గార్లు విద్యార్థులనుంచి దెబ్బలు తగిలినట్లు తెలుస్తున్నది. నలుగురువిద్యార్థులను అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది. థియేటరుకు కొంత నష్టము కలిగివుంటుందని అంచనా వేయబడినది. థియేటరు మట్టూ వ్యానులతో రిజర్వు పోలీసులు కాపలావున్నారు. ఆప్రాంతములో 144సెక్షన్ అమలులోవున్నది. విద్యార్థులు ఇంతవరకు ఏ అల్లరి చెర్యలు జరపలేదు. పోలీసు కావలాతోనే ఈ రోజు బాల్కీకి సినిమా ఆడుతారని అనుకొంటున్నారు. పోలీసులు దిట్టముగా కావలా కాస్తున్నారు.

థియేటరు యజమానులకు ఒక విద్యార్థికి మధ్య జరిగిన సంఘర్షణయే ఈఅల్లరికనులకు కారణమని చెప్పబడుతున్నది.

మంత్రుల ఉపన్యాసాలపై పన్ను

న్యూఢిల్లీ, మార్చి 14

మంత్రుల ఉపన్యాసాలపై పన్ను వేస్తే బాగుంటుందని వి. ఎస్. వి. రాయుడు హౌస్, వి. రామన్ ఒక సూచన చేశారు. లోకసభలో బడ్జెట్ చర్చలో పాల్గొంటూ ఈ పన్ను వల్ల ప్రజలకు కాక నిర్వాహకులకే కాక ప్రభుత్వానికి ఆదాయం గూడా వస్తుందన్నారు. మనదేశంలో 300మంది మంత్రులున్నారని వీరి ఉపన్యాసాలపై పన్ను వేస్తే పెద్ద మొత్తంలో ధనం చేతూరగలదన్నారు

శ్రీ వి.కె. కృష్ణమీనన్ హైద్రాబాద్‌కురాక

హైద్రాబాద్, మార్చి 14

కేంద్రరక్షణశాఖ మాజీ మంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ ఈనెల 17 వ ఇక్కడికి వస్తారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కాళియిలున్న ఒక ఎన్నికల పిటిషన్ సందర్భంలో ఆయన ఇక్కడికి వస్తున్నారని తెలుస్తున్నది. రేపు లో పార్టీకరపున ఆయనవాదించుటకు ఈనెల 18 వ కోర్టుకు హాజరుపుకారని తెలుస్తున్నది.

1964లో ముఖ్యమైన వంతెనలన్నీ సిద్ధం

రాష్ట్రంలో రోడ్డు సౌకర్యాలను అఖిలభారత దామాషాస్థాయికి చేర్చవలివినట్లు మంత్రివెల్లడి

హైదరాబాద్, మార్చి 14

వంద చదరపు మైళ్ళ ప్రదేశానికి 25 మైళ్ళ పొడవు రోడ్లుండాలన్న అఖిల భారత దామాషా స్థాయికి రాష్ట్రములో రోడ్ల మైలేజిని తృతీయ ప్రణాళికలో పెంచడానికి తలపెట్టినట్లు 14.5 కోట్లకు పట్టికు వర్క్సు శాఖ డిమాండ్లను ప్రవేశపెడుతూ రాష్ట్ర శాసనసభలో మంత్రి మీర్జా అహ్మదలీఖాను తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో మయిలేజి స్థాయి 18 మయిళ్ళు అఖిలభారత దామాషా స్థాయికన్న 7 మయిళ్ళు తక్కువ- అని ఆయన చెప్పారు.

అన్నిప్రధానమైన పెద్ద రహదారులనూ ప్రభుత్వాధీనములోను అన్ని వల్లమైన జిల్లాకేంద్రాలు, గ్రామమార్గాలను స్థానిక సంస్థల ఆధీనములోను ఉంచాలని ప్రభుత్వము కృషిచేస్తే ప్రయత్నిస్తున్నదని మంత్రి అన్నారు.

1962 63 నుండి వాటిగు పళ్ళలో రాష్ట్రములోని చక్కెర ఫ్యాక్టరీల ప్రాంతాలందు 85 క్షుర లక్షల ఖర్చుతో 12రోడ్ పనులను విస్తరించడము కూడాని పని అని ప్రధాని అన్నారు-

ఇతరదేశాలలో సాంకేతిక ప్రగతిని ప్రధాని శ్రీ నెహ్రూ పేర్కొని మన దేశంలో వ్యావసాయికరంగం తనకు కున్నంతంగా అభివృద్ధి కాదనుకుకు మనకోసాన్లు నవీన విధానాలకు అలవాటు పెంచుకోవడుకు విచారము వ్యక్తపరచారు-

ఏమైనా ప్రస్తుత వేగాన్ని నిలుపుకొంటే మరో పది పన్నెండేళ్ళలో భారతదేశ స్వరూపము కాగా మారిపోగలదని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు కూడా. ప్రగతికి మౌలికాంశాలు ఉక్కు, విద్యుచ్ఛక్తి అని ఆయన అన్నారు. టూర్లెట్ ఉత్పత్తి సాధించి పరిమాణాయన కార్మికుల్ని, రవ్యన్ ఇంజనీర్లను ప్రస్తుతించారు.

రాయపూర్‌లో

విలాయ్ నుండి శ్రీ నెహ్రూ రాయ్‌పూర్ చేరారు- అక్కడాయన యీసాయంత్రము ఇంజనీరింగ్ కాలేజీ భవనాలకు ప్రారంభోత్సవము జరుపుతూ ప్రగతి విధానాలు పాంతేశ్వజ్ఞానము యువజనులు అలవర్చుకోవాలనీ మూర్ఖపునమత్తత్వము యువజనులకు కూడదనీ ఉద్బోధించారు-ఇంజనీరింగ్ విద్యార్థులు శాస్త్రవిజ్ఞానాన్ని ఆర్జించడమే కాక దాన్ని దైనందిన జీవితములో అమలులోకి తెచ్చి గ్రామగ్రామాన సాంకేతికరైతవ్యాపికి కారకులు కావాలన్నారు.

ఉక్కు, విద్యుత్తులు ప్రగతి మూలకందాలు

భిలాయ్‌వర్కర్ల ర్యాలీలో అన్ని రంగాలలో అధికోత్పత్తికై ప్రధాని ఉద్బోధ

భిలాయి, మార్చి 14

ఇరవై వేలమంది ఉక్కుపరిశ్రమ కార్మికుల సభలో నేడు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ చైనా దురాక్రమణవల్ల తగిలిన దెబ్బమండి తేరుకోడానికి అధికోత్పత్తి, రక్షణదళాల పటిష్ఠత అవసరమని చక్కగా ఉంచే వాణ్యామైన సరుకుల తయ్యారీ, మౌలిక పరిశ్రమల స్థాపన వ్యావసాయిక అధికోత్పత్తి ముఖ్యమనీ ఉద్బోధించారు.

మధ్యప్రదేశ్‌లో పర్యటన సందర్భముగా శ్రీ నెహ్రూ యీ ఉపన్యాసము లోపాల్ మండి భిలాయి చేరారు. పండిని విమానాశ్రయములో మధ్యప్రదేశ్ విద్యామంత్రి స్వాగతమిచ్చారు. శ్రీ నెహ్రూ వెంట గవర్నరు పటాస్కర్, ముఖ్యమంత్రి మండ్లాయి శేఖర్ శాస్త్రి పరిశ్రమలమంత్రి శ్రీ సి. మల్రిహ్మణ్యంకూడా వచ్చారు విమానాశ్రయం నుండే ఆయన నేరుగా కారులో భిలాయి కర్మాగారము చేరారు-

శ్రీ నెహ్రూ భిలాయి ఉక్కుకర్మాగారాన్ని సందర్శించారు కూడా.

ప్రజలకివన స్థాయి పెంపొందించడానికి మొదటినుండి అవలంభిస్తున్న ప్రభుత్వం చేపట్టినదని వాటిని నిలుపరాదనీ పైగా మరిన్ని పథకాలు మనం అమలు చేయవలసివాటినీ శ్రీ నెహ్రూ పేర్కొన్నారు- ప్రజలలో ఐక్యత, నిరంతరక్రమ ఉంచేవే స్వాతంత్ర్య పరిరక్షణ సాధ్యమని యిందుకు ఉపన్యాసాలూ, తీర్మానాలూ లాభము లేదనీ మతవాదాలు రాజకీయాల్లోకి రావలదన

ప్రధాని నెహ్రూకు తెలిగ్రాం

హైదరాబాదు, మార్చి 14

మైసూర్ మహారాష్ట్రి ఒక్కటిగా లాంగరాదని కడిజలాలపై 1961 ఒప్పందాన్ని మార్చరాదని కోరుతూ ప్రధాని నెహ్రూకు శేషనల్ కెమాక్రాట్ గ్రూపు పక్షులు ఒక తెలిగ్రాం పంపారు. ఈ గ్రూపు నాయకులు శ్రీ తన్నేటి విశ్వనాథం.

కలకత్తా సంప్రదింపులు ఫలప్రదం కావాలి

న్యూఢిల్లీ, మార్చి 14

కలకత్తాలో కాశ్మీర్ కడిగర అవరిష్కృతాంశాలపై ఇండియా పాకిస్తాన్‌మధ్య జరుగుతున్న సంప్రదింపుల అధ్యక్షస్థానం పార్లమెంటులోని పలువురు సభ్యులు ఒక ప్రకటన చేశారు. నిరు ఈ సంప్రదింపులు విజయవంతంకావాలని కోరుతూ జమ్మూ-కాశ్మీర్ విభజన జరుగరాదని మన లౌకిక రాజ్యాంగ సూత్రాలకు భంగం కలుగరాదని కోరారు.

ఈ ప్రకటన చేసినవారిలో డాక్టర్ హరేకృష్ణ మహతాబ్, సురేంద్ర మోహన్‌ఘోష్ రఘువీర్‌సింగ్ పి. ఆర్. జాపన్న కలరు.

అఫ్గనిస్తాన్‌లో నూతన మంత్రివర్గం

డా॥ మహ్మద్ యూసఫ్ కాబూల్ నాయకత్వాన యేర్పాటు

అఫ్గనిస్తాన్, మార్చి 14

అఫ్గనిస్తాన్ నూతన ప్రధాని డా॥ మహ్మద్ యూసఫ్ తన మంత్రివర్గపు పేర్లు జాబితాను నిన్న ప్రకటించారని రాజకు సమర్పించారు. శ్రీ మహ్మద్ దావూద్‌ఖాన్ మంత్రివర్గం గత బుధవారంనాడు రాజీనామా యిచ్చినది. ఆ మంత్రివర్గంలో గమలు పరిశ్రమలు శాఖల మంత్రిగా వ్యవహరించిన డా॥ యూసఫ్ మళ్లీ తన మంత్రివర్గమేర్పాటు చేయవలసిందని అఫ్గనిస్తాన్ రాజు కోరాడు.

శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డికి సన్మానం

వచ్చే నెల జరుపుటకు నిర్ణయం

హైదరాబాద్, మార్చి 14

ఆంధ్రప్రదేశ్ గత ముప్పది సంవత్సరాలనుండి ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన సేవను పురస్కరించుకొని వచ్చే నెల సన్మానం జరుపుటకు నిర్ణయమైనది.

నిన్న సాయంత్రం దేవాదాయ శాఖ మంత్రిణి శ్రీమతి టి.ఎస్. సదాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ బ్రహ్మానందరెడ్డికి రు. 55 వేలు సమర్పించాలని ఈ మొత్తాన్ని హైదరాబాద్ నగరంలో మహిళల హాస్టల్ నిర్మాణానికి వినియోగించాలని గూడా నిర్ణయించబడింది.

ప్రాచీన నాగరికతా శేషాలు

మాస్కో, మార్చి 14

కాస్పియన్ సముద్రానికి పశ్చిమాన గల విశాలమయిన ఎడారులూ, అర్ధఎడారులూ ఒకప్పుడు పండ్లతోటలు గానూ, పొలాలుగానూ వుండేవని సోవియట్ పురాతత్వ శాస్త్రజ్ఞులు నిర్ధారణ చేశారు- ఈ ప్రదేశములో కొన్నిరకాల చెట్లవుప్పాడి, మట్టిలో ఎండిన గడ్డిపరకలూ, ఆకులూ లభించాయి.

ఆరు శతాబ్దాలపాటు యిక్కడుండిన ప్రాచీన నాగరికత 11వ శతాబ్దంలో మంగోలియనదాడితో తుడిచిపెట్టుకు పోయింది.

ఇప్పుడీ ప్రదేశమంతా ఇసుకతో కప్పబడి వుంది. అయితే సోవియట్ పురాతత్వవేత్తలు యీ ఇసుక గుమ్మలు తొలగించి నీటి పూటలను కనుగొన్నారు. తర్వాత ఒలవిజ్ఞాన శాస్త్రజ్ఞులు యిక్కడ అనేక గొట్టపు బావులు ఏర్పాటు చేశారు. ఇక్కడ ఇప్పుడే 80 వేల హెక్టర్ల భూమినుండి ఇసుక తొలగించబడింది. రాబోవు కొద్ది సంవత్సరాలలో మరొక 2 0, 00 హెక్టర్లు పారుదలయబడతాయి.

బారౌని నూనెశుద్ధి కర్మాగారం

1962 చివరి భాగంలో ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 14

1962 తుది మూడు మాసాలలో పరీక్షించిన పిదప బారౌని నూనెశుద్ధి కర్మాగారంలో తొలిపదిలక్షలటన్నుల యూనిట్ లో ఉత్పత్తి ప్రారంభింపబడుతుంది. నిన్న లోకసభలో ఎన్. జి. రంగా వేసిన ప్రశ్నకు గనులు ఇంధనశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ తిమ్మయ్య ఈ మేరకు సమాధానాన్ని అందజేశారు.

శుభకృత్ సం॥ ఫాల్గుణ బ॥ పంచమి రా 12-52 విశాఖ తె 5-18 ఉ వ 8-38 మొ: 10-26 వరకు (శాలివాహన శకము: 24-12-1884) 15-3-1938 శుక్రవారము

" నేతికుండ మోచి యే తె లి వు న సోపవాలు వాడు నైపుణంబు గలుగు పురుషునట్లు యోగ పరిణతుండును నాత్మ నే మ అ క విముక్తి కెక్కవలయు."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన నెం. 35280

15 మార్చి 1962

శుక్ర వారము

ప్రయివేటు కళాశాలల సాధక బాధకాలు

—(o)—

ఇటీవల మన రాష్ట్ర శాసన సభలో విద్యాశాఖ పద్దుమీద చర్చ జరిగిన సందర్భమున ఒక సభ్యుడు మాట్లాడుచు విశ్వవిద్యాలయము అధ్యక్షులు కళాశాలల కేంద్రీకరణము జరుగరాదనీ, యెక్కువ ప్రయివేటు కళాశాలల స్థాపన జరుగవలెననీ ఒక అభిప్రాయము స్ఫురింపజేసినారు రోజు రోజుకు పెరిగి పోవుచున్న అవసరాలా దృష్ట్యా యెక్కువ కళాశాలల అవశ్యకత అనివార్య మగుచున్నది. విశ్వ విద్యాలయమో లేక రాష్ట్ర ప్రభుత్వమో అవసరమైనన్ని కళాశాలలను స్థాపించలేక పోవచ్చును. అందువలన మన విద్యారంగములో ప్రయివేటు కళాశాలలకు గణనీయమైన ప్రాధాన్యముతున్నది. జిల్లా కేంద్రాలలో, మారుమూల ప్రాంతాలయందు విద్యా సౌకర్యాలు లేనందువలనవిద్యార్థులుతప్పనిసరిగా పట్టణాలలోని కళాశాలలకు రావలసి వచ్చుచున్నది. పట్టణాలలో తగిన సౌకర్యాలు లేక విద్యార్థులు పలురకాల బాధలను అనుభవించుచున్నారు. పట్టణాలమీద యిప్పుడున్న భారము కొంత వరకైనా తగ్గవలెనన్నచో పల్లె ప్రాంతాలయందు కనీసము తాలూకా కేంద్రాలయందు విరివిగా కళాశాలలస్థాపన జరుగవలెను; వివిధకోణాలనుండి యిది చాల ప్రయోజన కరమైన పని. కాని ఆర్థిక కారణాలవలన విశ్వ విద్యాలయము గాని, ప్రభుత్వముగాని సంపూర్ణముగా యిన్ని కళాశాలల జరుపు మనుమోయలేవు.

ఇందుకు మార్గాంతరము ప్రయివేటు కళాశాలల స్థాపన; ప్రజాసంస్థలు, ధనవంతులు, దాతలు ప్రయివేటు కళాశాలల స్థాపనకు పూనుకొనవచ్చును; అయితే యీకార్యము యెక్కువగా జిల్లా ప్రాంతాలయందు జరుగవలసియున్నది. అందువలన కళాశాలల స్థాపన, నిర్వహణ వ్యయముగూడ కొంత వరకు తగ్గగలదు. ఇంత మాత్రమున ప్రయివేటు కళాశాలల నిర్వహణయందు సమస్యలు యేవియును లేవని చెప్పలేము. ప్రభుత్వానికి, విశ్వ విద్యాలయమునకు యెదురయ్యే ఆర్థిక సమస్యలు ప్రయివేటు కళాశాలలను గూడ బాధించు చున్నవి. ముఖ్యముగా యిటీవల మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సును, పి. యు. సి. పి ప్రవేశపెట్టుట వలన ప్రయివేటు కళాశాలలు చాల యిబ్బందులను యెదుర్కొనవలసి వచ్చుచున్నది. ఈ కోర్సులవలన నిర్బంధముగ చదువవలసిన సబ్జెక్టుల సంఖ్య హెచ్చినది; సబ్జెక్టుల సంఖ్య హెచ్చుటవలన విశ్వ విద్యాలయము నియమాల ప్రకారము అధ్యాపకుల సంఖ్యను పెంచవలసి వచ్చినది. అంతేగాక కళాశాలలయందు సైన్సు ప్రయోగశాలల వ్యయముగూడ పెరిగిపోయినది. విశ్వవిద్యాలయము ప్రారంభించెడి యేదో వొక కొత్త పథకాన్ని ప్రయివేటు కళాశాలలు అమలు జరుపవలెనన్నచో వనరులను మించి వ్యయము పెరిగిపోగలదు. ఇంత ఖర్చు జరుగుచున్నప్పటికిని ప్రయివేటు కళాశాలలయందు అధ్యాపకులకు యిచ్చెడి జీతాలు చాల తక్కువ; విశ్వవిద్యాలయ విరాళసంఘము రూపొందించిన జీతాల పరిమితికి ప్రయివేటు కళాశాల అధ్యాపకులు పొందుతున్న జీతాలకు యెంతమాత్రమును పోలిక కుదురదు.

ప్రయివేటుకళాశాలల ఆర్థిక పరిస్థితి యింత దోలాయమానముగ నున్నచో విద్యార్థులు కూడ దెబ్బతినగలరు. మన విద్యారంగమునందు ప్రయివేటు కళాశాలలకు ప్రధానమైనపాత్ర ఉన్నది గనుక రాష్ట్ర ప్రభుత్వము, విశ్వ విద్యాలయము, విశ్వవిద్యాలయ విరాళసంఘము ప్రయివేటు కళాశాలల బాగోగులను జాగ్రత్తగా పరిశీలించి అవసరమైన సహాయాన్ని అందించవలసియున్నది.

ఉత్తర ఆర్కాట్ జిల్లాలో రాగినిల్వలు

న్యూఢిల్లీ, మార్చి 14

రాగిసీసము తుత్తునాగము నిల్వలు నుద్దాస్ రాష్ట్రములోని దక్షిణ ఆర్కాట్ జిల్లాలో కనుగొనబడినవి. ఇనిలన్నికలిపి 8 లక్షలటన్నులు ఉండగలవని అంచనా.

నిన్న లోకసభలో గనులు ఇంధనశాఖ మంత్రి కె. డి. మాలవీయ ఒక ప్రశ్నకు జాతీయమూలకముగా సమాధానమిస్తూ ఈ సమాచారాన్ని అందజేశారు.

దేశంలో బొగ్గు సరఫరా పరిస్థితి

మెరుగు పడిందని లోక్‌సభలో కేంద్రగనులు బొగ్గు పరిశ్రమల శాఖ పార్లమెంటరీ కార్యదర్శి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 14

దేశములోని బొగ్గుసరఫరా పరిస్థితి బాగా మెరుగుపడిందని నిన్న లోకసభ ప్రశ్నోత్తరాల సమయములో ఒక ప్రశ్నకు కేంద్రగనులు బొగ్గు పరిశ్రమశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ టి. తిమ్మయ్య జవాబుచెప్పారు. 1962 అక్టోబరునుంచి గత జనవరివరకు బొగ్గురవాణా వెలకుమిలియన్ టన్నుల చొప్పున జరిగిందని 1961వ సంవత్సరములో అక్టోబర్‌నుంచి 1962 జనవరి వరకు వెలకు 4 మిలియన్ టన్నుల చొప్పున రవాణా అయినదని ఆయన వివరించారు. దేశములో తలెత్తిన ఆకస్మిక పరిస్థితుల దృష్ట్యా ముఖ్యమైన ఖాతాదార్లకు పరిహరించ్యంత బొగ్గుసరఫరా చేయుటకయి అవసరమయినచర్యలు తీసుకో బడుతున్నాయని శ్రీ తిమ్మయ్య తెలిపారు. ముఖ్యమయిన ఖాతాదార్లు అందరి వద్ద బొగ్గు నిల్వలున్నాయని ఆయన చెప్పారు.

మేనెలలో డీన్‌రస్క్ రాక

న్యూఢిల్లీ, మార్చి 14

మేనెలలో అమెరికన్ స్టేట్ సెక్రెటరీ డీన్‌రస్క్ భారతదేశానికి రాగలరు- మే 3వతేదీన భారత దేశానికి రస్క్‌వచ్చి 4వ తేదీన వెళ్ళిపోతారు.

ప్రభుత్వశాఖలలో కొన్నింటిని రద్దుచేసే ప్రతిపాదన

అత్యవసర పరిస్థితులదృష్ట్యా పరిశీలనలోలేదని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 13

జాతీయ అత్యయిక పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వశాఖలలోని కొన్నింటినిరద్దుచేసే యోలాంటి ప్రతిపాదన రాష్ట్రప్రభుత్వం పరిశీలించుట లేదని ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవ రెడ్డి నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఒకప్రశ్నకుజవాబులో తెలియచేశారు-

గత డిసెంబరులో కన్యాకుమారి వద్ద జరిగిన దక్షిణప్రాంతీయ మండలి సమావేశంలో కృష్ణాగోదావరి నదీ జలాలవివాదసమస్య చర్చకువచ్చిందని ఆయన మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు. జోనల్ కౌన్సిల్ సమావేశాలలో వివాదగ్రస్థవిషయాలు చర్చకు రావంటలేదని ముఖ్యమంత్రియీసందర్భంలో వచ్చినఉపప్రశ్నలకు జవాబు చెబుతూ శ్రీ తెన్నేటివిశ్వనాథంఅడిగిన ప్రశ్నకు ఆయన జవాబు చెబుతూ జోనల్ కౌన్సిల్ సమావేశాల వివరాలను అసెంబ్లీకి అందజేయుటకై యితర రాష్ట్రాలతో కూడు సంప్రదించవలసి వున్నదన్నారు.

విద్యార్థుల సహకార స్టోర్సుల వివరాలు

గత జూన్ 30వ తేదీ వరకు స్టూడెంట్సు కోఆపరేటివ్ స్టోర్సులు ఆంధ్రప్రదేశములో 2.7 వున్నాయని తెలంగాణాలో 5 మాత్రము వున్నాయని రాష్ట్ర ఆర్థిక సహకార శాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు.ఆంధ్రప్రదేశంలోని 3విద్యార్థుల సహకారస్టోర్సులు 1961.62లో దివాలాతీశాయని ఆ సంవత్సరములో విద్యార్థుల కోఆపరేటివ్ స్టోర్సులలో యే ఒకటి రద్దుకాలేదని ఆయన పేర్కొంటూ 1961.62లో తిరువతిలో యే విద్యార్థుల కోఆపరేటివ్ స్టోర్సు మూతపడలేదన్నారు-

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీకి చెందిన విద్యార్థుల కోఆపరేటివ్ స్టోర్సుకు1959నుంచి డైరెక్టర్లుగావున్నవారు స్టోర్సువ్యవహారాలపట్ల తగినంత శ్రద్ధకనుమోపటంలేదన్న అభిప్రాయాన్ని రాష్ట్ర మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వ్యక్తంచేశారు. కాలేజీల్లో ఒంగే విద్యాలోప తెలుగు మీడియంలోకి మార్చాలన్న ప్రతిపాదన రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల పరిశీలనలో లేదని విద్యా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు. హైదరాబాదు నగరంలోని ఒక మహిళా కళాశాలలో తెలుగు మీడియంలో పి. యు. సి. తరగతులు నిర్వహించుటకు ప్రయోగాత్మకంగా అనుమతి యివ్వటం జరిగిందన్నారు.

ఈ సందర్భములో వచ్చినఅనుబంధ ప్రశ్నలకువిద్యామంత్రిశ్రీదులుతెలుపుతూ యీ విషయంలో అంతర్విశ్వవిద్యాలయాలబోర్డు శాస్త్రీయనిర్ణయాలను మాత్రం చేసిందన్నారు.

నిపుణుల సలహాను పొంది (విద్యా) విధానాన్ని రూపొందించడానికి ప్రభుత్వం పూనుకొంటుందని ఆయన శ్రీ తెన్నేటి విశ్వనాథంకు చెప్పారు.

9వ తరగతినుంచి ఆంగ్లంలోధించాలని ప్రభుత్వం యిదివరకే ఉత్తర్వులు జారీచేసిందని రాష్ట్ర మంత్రి శ్రీ పి. వి. జి. రాజు మరో ప్రశ్నకు జవాబు చెప్పారు. తదివసంలో వచ్చినఉపప్రశ్నలకు ఆయన జవాబు చెబుతూ మూడవ తరగతిలో ఇంగ్లీషు ప్రవేశపెట్టవలసిన ప్రాథమిక పాఠశాలలు 12 వందలు వున్నాయన్నారు. తొలి దశలో 2 వేలమంది విద్యార్థులకు (మూడవ తరగతిలో) ఇంగ్లీషు బోధించబడుతుందని ఆయన పేర్కొన్నారు.

మూడవతరగతినుంచి మ్యాక్సిమ్స్‌లో ఇంగ్లీషు ప్రవేశపెట్టే విషయంలో వంటాయతీలు యెదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన ప్రస్తావించి ప్రభుత్వం గుర్తించినవిధానాలను వరిచాయతీలు అనుసరించవలసి వుంటుందని అన్నారు.

హైదరాబాదులో హాయ్యర్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ నెలకొల్పే సూచన

మూడవ ప్రణాళిక కాలములో హాయ్యర్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ హైదరాబాదులో నెలకొల్పే ప్రతిపాదన ఒకటి కలదని విద్యా మంత్రి శ్రీ రాజమల్లు ప్రశ్నకు జవాబుచెప్పారు. ఈ సందర్భములో కేంద్ర ప్రభుత్వమునకు రాష్ట్రం విజ్ఞప్తిచేసిందని జవాబు కొరకు యెదురుచూడటం జరుగుతోందని ఆయన తెలిపారు.

స్టాక్ ఎక్స్ఛేంజీల అధ్యక్షుల సమావేశం

దేశంలో గుర్తించబడ్డ 7 స్టాక్ ఎక్స్ఛేంజీల అధ్యక్షుల త్రైమాసిక సమావేశం యీనెల 15, 16 తేదీలలో యిక్కడ జరుగుతుంది.

సైప్రస్ ఉపాధ్యక్షులు డా॥ కిచుకుకు ఘన స్వాగతం

వాగార్జున సాగర్ విమానాశ్రయంలో

విజయపురిసౌధు (వాగార్జునసాగర్), మార్చి 14

సైప్రస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఫజల్ కిచుకు హైదరాబాదునుంచి నిన్న యిక్కడికి ప్రత్యేక విమానములో రాగానే అయనకు ఘనస్వాగతమివ్వబడినది. రాష్ట్రగవర్నరు హైదరాబాదు మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ సైప్రస్ ఉపాధ్యక్షుని ఆహ్వానించి ఆయనకు పుష్పమాలాంకృతుని చేశారు. డా॥ కిచుకు వెంట వాగార్జునసాగర్‌కు వచ్చిన ప్రముఖులలో సైప్రస్ రక్షణశాఖమంత్రి శ్రీ ఉస్మాన్‌ఒరేశ్: సైప్రస్‌లోని భారత హైకమీషనర్ శ్రీ ఎస్.ఆర్. చోప్రా ప్రభృతులుకలరు.

వాగార్జునసాగర్ విమానాశ్రయం వద్ద డా॥ కిచుకుకుస్వాగతమివ్వవచ్చిన ప్రముఖులలో మంత్రులు శ్రీ జాఫరీ అలీ, నల్లగొండ జిల్లాకలెక్టరు శ్రీ అల్లయార్ ఖాన్, వాగార్జునసాగర్ స్పెషల్ కలెక్టరు శ్రీ అబ్దుల్ వాహిద్, డి-ఎస్-పి- డియస్ ప్రభృతులు కలరు. సైప్రస్ ఉపాధ్యక్షులు డా॥ కిచుకు పదరిపారరగా విమానాశ్రయంనుంచి వాగార్జునసాగర్ ప్రత్యేకాలలో అయల్పడ్డ పురాతత్వ వస్తువులను తిలకించుటకై వాగార్జునకొండ మ్యూజియంకు వెళ్ళారు. వాగార్జునకొండనుంచి తిరిగివస్తూ శ్రీశైలమధ్యలోవున్న పుల్లారెడ్డిగూడెం గ్రామము వద్దఆగి గ్రామస్తుల క్షేమసమాచారాలను అడిగి తెలుసుకొన్నారాయన. నిర్మాణదశలోవున్న డాంబుచూచిన మీదట సైప్రస్ ఉపాధ్యక్షులు విడిదిస్థానంలో తమ అభిప్రాయాన్ని వ్రాస్తూ ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిఅయినప్పుడు భారతదేశం సంపదలతో తులతూగగలదని పేర్కొన్నారు. వాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో పాల్గొంటున్న కార్మికులకు ప్రాజెక్టు నిల్వరిధి అభినందనలు తెలిపారు- డా॥ కిచుకు నిన్న పగలు 11-15 లకు యిక్కడినుంచి ప్రత్యేక విమానంలో పూనాకు వెళ్ళారు-

భారతదేశ పర్యటన చేస్తూ నిన్న యిక్కడికి వచ్చిన సైప్రస్ ఉపాధ్యక్షులు డా॥కిచుకూ నిన్నఉదయము విమానములో వాగార్జునసాగర్‌కు వెళ్ళారు- ఆయన అక్కడ వాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని తిలకిస్తారు- డా॥ కిచుకు భార్య వల్లుంగా అపారోగ్యానికి గురికావటము వల్ల ఆమె మరో విమానములో పూనా నగరానికి వెళ్ళారు- డా॥కిచుకు బృందం వాగార్జునసాగర్ నుంచి ఈ వేళ ఉదయము 11 గంటలకు పూనా వెళ్ళుతారు- ఇక్కడి విమానాశ్రయంలో సైప్రస్ ఉపాధ్యక్షునికి ముఖ్యమంత్రి మంత్రిమండలి సభ్యులు వీడ్కోలిచ్చారు.

కాశ్మీర్‌సమస్యపై ఇండో-పాక్ సంప్రదింపులు

కలకత్తా, మార్చి 14

కాశ్మీర్ కడిగర విభాగాంశాలపై ఇండియా-పాకిస్తాన్ ప్రతినిధివర్గాల నాయకులు సర్దార్ స్వర్ణసింగ్, అడ్-ఎ- ఖూటో నిన్న ఉదయం 11గంటలకు రాజకవర్ కౌన్సిల్ చేంబర్‌లో సంప్రదింపుల సాగించారు.

నిన్న రెండుదేశాల ప్రతినిధివర్గాలు పలుదినిమిషాలు సంప్రదించిన మీదట రాత్రి భోజనానికుముందు ఉభయ ప్రతినిధివర్గాల నాయకులు చెరి ఒక సలహాదారును తోడుతీసుకొని తొంబది నిమిషాలపేపు సంప్రదించారు-

నిన్నటికు ప్రధానముగా సైనాపాకిస్తాన్లు కుదుర్చుకున్న సరిహద్దు ఒప్పందాన్ని గూర్చి తర్కించారని తెలుస్తున్నది.

ఈఇద్దరు మంత్రులు తమ సలహాదారులవెంట నేటిమధ్యాహ్నం రెండు గంటలకు తిరిగి సమావేశమయ్యారు. నేటి సంప్రదింపులకుముందు సర్దార్ స్వర్ణసింగ్‌ను అమెరికా రాయబారి పాట్రిక్ వెన్ గాల్‌బ్రెత్ కలసి అరగంట సూట్లాడారు-

రాష్ట్రపతి ఇరాన్-అఫ్గనిస్థాన్‌ల పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 14

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ మే 16 నుండి 21 వరకు ఇరాన్‌లో పర్యటిస్తారు. రాష్ట్రపతి మే 11 నుండి 13 వరకు అఫ్గనిస్తాన్‌ను దర్శించగలరు.

అంతా భారతదేశాన్ని గూర్చే

జర్మనీలో యునెస్కో అధ్వర్యమున జరిగిన ప్రత్యేక పాఠశాల కృషి

ఫ్రాంక్‌ఫర్టు(డాబ్), మార్చి 14

పశ్చిమజర్మనీలో ఫ్రాంక్‌ఫర్టు నగరములో నున్న ఒక సెకండరీ పాఠశాలల్లోనిబాలబాలికలుభారతదేశాన్ని గూర్చి యావత్తు విషయాలు కొద్ది వారాల కాలంలోనే నేర్చుకున్నారు. కురదలా సమాచారం ఏమయినా ఉంటే భారతదేశానికి చెందిన శ్రీ పురంజంగా రోలా ప్రశ్నావళి కార్యక్రమంతో పూర్తిచేస్తారు- శ్రీగారోలా జర్మనీలోనే బాలకాలం నుండి ఉండి విద్యార్థులకు భారత దేశాన్ని గూర్చిన విషయాలు బోధిస్తున్నారు.

ఈ బడిలో అనుసరించే బోధనా పద్ధతులుకూడా విన్నముగాఉంటాయి బడిలో చదివే విద్యార్థులు పదువాళ్లు సంవత్సరాలు మొదలు పదిహేడు సంవత్సరాలు మధ్యవయస్కులు. యిది వృత్తివిద్యనుగరపు పాఠశాలగా నిర్వహింప బడుచున్నది. పశ్చిమ జర్మనీలో యునెస్కో అధ్వర్యాన నిర్వహింపబడుచున్న పదువాలుగు పాఠశాలలో ఇదిఒకటి. మామూలు పాఠ్య విషయాలతో పాటు ఈ బడిలో "మానవుల హక్కు"లను గురించి ప్రత్యేక శ్రద్ధ వహించి బోధిస్తారు- అంతేగాక బాల్య రాజ్యసమితి యు- ఎన్- ఓ- ప్రత్యేక కార్యశాలలు, విదేశీయ సంస్కృతులు వంటివికూడ ప్రత్యేక కార్యక్రమంతో సంబంధించిన విషయమే, 'ఇండియా' కూడ- ఇండియామీద గూర్చి జర్మన్ విద్యార్థులకు సంపూర్ణమయిన భావమివ్వడానికిగాను భారత దేశానికి సంబంధించిన చిత్రపట్టు ప్రదర్శన ఒకటి నిర్వహించారు- పదంబర్ మాసము నుండి ఇప్పటివరకు సుమారు మారు ఫొటోగ్రాఫుల సహాయంతో ఫ్రాంక్‌ఫర్టు పిల్లలకు భారత దేశము యొక్క ప్రకృతి రమణీయత, జాటిసంస్కృతి, ఆధునిక నగరాల సుందర దృశ్యాలు చూపించారు- భారతదేశాన్ని గూర్చి జర్మన్ ప్రశ్నలుకున్న అభిప్రాయాలు దేశలోకంలన్న అభిప్రాయాలు పోగొట్టడానికి ఈ ప్రదర్శన ఉపకరించడమేగాక వారిలో భారతీయుల పట్ల సహృద్భావము జనించి గౌరవం పెంగింది.

ప్రదర్శనకు అధ్వర్యము వహించినవారి ప్రత్యేకం తేకూంది. పిన్న వయస్సు విద్యార్థుల భారతీయచరిత్ర పరిస్కృతి, మతం, ఆర్థిక, సాంఘిక, రాజకీయ విషయాలపై శ్రద్ధ పెంచింది- ఇండో- జర్మన్ మండలినుండి భారతదేశాన్ని గూర్చి సమాచారం అర్థించి తెప్పించుకున్నారు. భారతదేశానికి సంబంధించిన సంగీతం రికార్డులు, బొమ్మల పుస్తకాలు, యితరవిషయాలపై సమాచారం ఫ్రాంక్‌ఫర్టు స్కూలు తెప్పించారు- ఈ బడిలోని పిలలు ఇంటివద్ద అందరితోను భారత దేశము యొక్క గొప్పతనాన్ని ముచ్చటించటం అంటే సరదా పడుతున్నారు- అందుకనే ప్రదర్శనకు వచ్చే శ్రోతకుల్లో యితరులు అనేకమంది ఉండడం సంతోషిస్తున్నది- ఇకముందు ఈ ఇండియా ఫొటోగ్రాఫు ప్రదర్శన మిగతా జర్మన్ నగరాల్లోకూడ నిర్వహించడానికి పథకాలు వేశారు.

(యు.పి. యస్.)

శ్రీ ఉటుకూరి రంగారావు మృతి

ఖమ్మం, మార్చి 14

వైరా గ్రామంలో ప్రఖ్యాత రచయిత జిల్లా కాంగ్రెస్ వెంబడు ప్రతిభా రచయిత, జిల్లా రచయితల సంఘ ప్రధాన కార్యదర్శి గొప్ప కథకులు, కళాకోవిదుడు అయిన శ్రీ ఉటుకూరి రంగారావు యీ నెల 11వ తేదీ వగలు ఒంటిగంటకు ఆకస్మాత్తుగా గుండెపోటు వచ్చి రక్తపోటువచ్చి మెదడే మరణించారు. ఈ వార్త విన గానే ఖమ్మంజిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి హీరాలాల్ మోరియా మండలి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ భాగా వాగభూషణం కాయాల కాంగ్రెసు వైస్. ప్రెసిడెంట్ శ్రీ సంపత్కుమార్ అనేక మంది పురప్రముఖులు రచయితలు కవులు వందలకొద్దీ కళాకారులు వందలాది ప్రజలు వారి అంతిమ దర్శనము తీసుకొని పుష్పాంజలి ఘటించి పెద్ద పూరేగింపుతో వారి పదిగంటలకు అంతిమ కార్యక్రమములు జరిపించి రంగారావుగారి ఆత్మకు శాంతిచేకూర్చుగాక యని భగవంతుని ప్రార్థించి వారి కుటుంబము వకు సానుభూతి తెల్పిరి.

సువర్ణ కార్మిక సంఘ అడిహాక్ కమిటీ సమావేశం

సువర్ణ కార్మిక సంఘ అడ్‌హాక్ కమిటీ సమావేశంలో యీ నెల 18 వ తేదీ సాయంత్రం 5 గంటలకు హైదరాబాదు పాత బస్తీలో జరుగుతుంది. కార్యదర్శి శ్రీ యం. గోవిందాచారి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

మూసీనదిలో డాక్టరు రాజన్‌బాబు అస్థినిమజ్జనం

ఈ నెల 24 న జరుపుటకు సన్నాహాలు

హైదరాబాద్, మార్చి 14

మాజీరాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అస్థికలు యిక్కడ మూసీనదిలో యీ నెల 24వ నిమజ్జనము చేయబడతాయి.

నిన్న జరిగిన సర్వోదయ కార్యకర్తలు పురప్రముఖుల సమావేశంలో డాక్టర్ రాజన్ బాబు అస్థికల నిమజ్జన కార్యక్రమం నిర్వహింపుటకై శ్రీ బ్రహ్మానంద్ జీ అధ్యక్షతన ఒక సంఘ మేర్పాటు చేయబడినది.

